
GOVERNMENT DEGREE COLLEGE, MANCHERIAL

DEPARTMENT OF TELUGU

ACHIVEMENTS -2021-22

**Our Jignasa Student study project ′ Telanganaku Haritha Haram- Kavitha Dhoranulu″ got selected for State Level Presentation .**

**Students presenting at state level Jignasa Student Study Projects 2021-22, at City College, Hyderabad**






# ప్రభుత్వడిగ్రీకళాశాలమంచిర్యాల
# జిల్లామంచిర్యాలతెలంగాణ

**జిజ్ఞాస స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్ట్ 2021-2022**

**అంశం తెలంగాణకు హరితహారం-కవిత ధోరణులు**

**పర్యవేక్షకులు**

**M.V పట్వర్ధన్, తెలుగు అధ్యాపకులు**

**B.మానస, తెలుగు అధ్యాపకులు**

**పరిశోధక విద్యార్థులు**

1. M.అభిలాష్ (బి.కాం ద్వితీయ సంవత్సరం)
2. D.అశోక్ (బి. ఏ.ద్వితీయసంవత్సరం)
3. G.శివ (బి.కాం ద్వితీయ సంవత్సరం)
4. J. సంజయ్ (బి.కాం ద్వితీయ సంవత్సరం)
5. I.పవన్ సాయి (బి. ఏ.ద్వితీయసంవత్సరం)

# తెలంగాణకు హరితహారం-కవిత ధోరణులు

**పరిచయం**: ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు అడవుల శాతాన్ని పెంచాలన్నఆకాంక్ష లో దక్షులైన నేతల దీక్షతో తెలంగాణ ప్రభుత్వం మొక్కలు నాటి అడవులను పెంచే కార్యక్రమం ఆ కార్యక్రమం పేరు హరితహారం దానిని (2015 June 3)న చిలుకూరు బాలాజీ దేవాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

గారు సంపెంగ మొక్కతో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. “కోతులు వాపస్ పోవాలి, వానలు వాపస్ రావాలి" అన్న నినాదంతోఈ కార్యక్రమానికి CM కేసిఆర్ శ్రీకారం చుట్టారు.

- మన రాష్ట్రంలో హరితహరం రాకముందు మొక్కలకున్న ప్రాధాన్యత,మరియు హారితహరం వచ్చిన తరువాత మొక్కలపై ప్రజలకు గల సన్నిహిత్యాన్ని తెలుగు కవితా ధోరణులలో వివరించటం కోసం మేము ఈ పరిశధన చేపట్టాం.
- దీనికోసం మేము మంచిర్యాల జిల్లా కేంద్రంగా ఈ పరిశోధనను చేపట్టాము.
- మహిళలు బతుకమ్మ పాటలలో, వరినాట్ల పాటలలో, చెట్లను తమ సాహిత్యంలో ఎలా వాడారో అని తెలుసుకోవటం కోసం మేము ఈ పరిశోధన చేపట్టాము.
- మరియు హరితాహరం వచ్చిన తర్వాత ప్రజల్లో మొక్కలపై ఎలాంటి మార్పు వచ్చిందో తెలుసుకోవటం.

**పరిశోధన ఉద్దేశ్యం:** హరితహారం మొదలు పెట్టక ముందు, మొదలుపెట్టిన తరువాత ప్రజల్లో మొక్కలకు మధ్య గల సంబంధం తెలుసుకోవడం.

- ప్రజల జీవన విధానంలో మొక్కల యొక్క ప్రాముఖ్యత,మొక్కలకు మరియు ప్రజలకు మధ్య గల అవినాభావ సంబంధాన్ని తెలుపటం తెలుసుకోవటం అనే లక్ష్యంతో ఈ పరిశోధన చేపట్టం.

**లక్ష్యాలు**: హరిత హారం రాక ముందు ప్రజల జీవన విధానంలో మొక్కల యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవటం.

- మానవుడి నిత్యజీవితంలో చెట్ల యొక్క ప్రాముఖ్యతని సులువైన కవితలు/పాటల రూపంలో తెలుపుట.

హరితహారం రాక ముందు కాలంలో ప్రజలు చెట్లను ఏవిధంగా విశ్వసించే వారో తెలుసుకోవడం, హరితహారం తర్వాత మొక్కలనేవి ప్రజల మధ్యలో ఏవిధంగా స్థిరపడ్డాయో తెల్సుకోడం.

- హరిత హారం తర్వాత చెట్లపై/ మొక్కలపై సాహిత్యం ఏవిధంగా బల పడిందో తెలుసుకోవడం చెట్ల వలన కలిగే లాభాన్ని కవితలు/పాటల రూపంలో తెలుసుకొని చెప్పటం.
- చెట్లకు మానవులకు మధ్యగల ఆప్యాయతలను పాటల రూపంలో తెలుసుకోవటం.
- పర్యావరణం పై పిల్లలకు అవగాహన కల్పించడం,పర్యావరణ ప్రాముఖ్యతను పిల్లలు తెలుసుకునే విధంగా చేయడం

**పరిశోధన విధానం:** పరిశోధన కోసం ప్రధానంగా క్షేత్ర పర్యటన విధానాన్ని అవలంబించాము.

- దీని కోసం సాధారణ ప్రజల్ని కలిసి మొక్కలు వారి జీవితంలో ఎలాంటి పాత్ర పోషించాయో తెలుసుకున్నాం.
- విద్యాలయాల్లో మొక్కల పెంపకంపై ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించారో అడిగి తెలుసుకున్నాము.

- హరిత మిత్ర అనే బిరుదాంకితులు గౌరవనీయులైన యోగేశ్వర్ గాని మేమందరం కలవడం జరిగింది వారికి చెట్టుని బహుమతిగా ఇవ్వడం జరిగింది.

**విషయసేకరణ:** మా కళాశాల గ్రంథాలయంలో ఉన్న కొన్ని పర్యావరణానికి సంబందించిన గ్రంథాలనుండి "ప్రజా శ్రామిక సాహిత్య" జీవనంలో మొక్కల యొక్క ప్రాముఖ్యత తెలుసుకుని, కొంతవిషయాన్ని సేకరించాం.

- అంతేకాకుండా కొన్ని తెలుగు ప్రాచీన గ్రంథాలలో నుంచి ఆ ప్రాచీన కాలాల్లో మొక్కలను ఏవిధంగా చూసేవారు,ఏ విధంగా వాటిని తమ జీవితంలో భాగస్వామ్యం చేశారో తెలుసుకున్నాం.
- తెలుగు కవులను కలిసి పూర్వం మొక్కల పై ఎలాంటి పాటలు పాడారో తెలుసుకున్నాం.
- కొంతమంది హరిత కార్యక్రమాలు చేసే వ్యక్తుల నుండి కొంత సమాచారాన్ని సేకరించాం.
- కవులు తమ సాహిత్యంలో మొక్కల యొక్క ప్రస్తావనను గురించి రాసిన విధానాన్ని గమనించాము.

**చరిత్ర:** వృక్షాలను దైవంగా భావించి ఆరాధించే సంస్కృతి మనది. చల్లని నీడను తియ్యని ఫలాలను అందించడమే కాకుండా చెట్లు మరెన్నో రకాలుగా మానవాళికి ఉపయోగపడుతున్నాయి.

- మనం వదిలే బొగ్గుపులుసు వాయువు ($CO_2$)ను గ్రహించి మనం పీల్చుకునే ప్రాణవాయువును మనకు అందిస్తాయి. పర్యావరణ పరిరక్షణతో పాటు, భూసార రక్షణలో వృక్షాలదే ప్రధాన పాత్ర.
- "వనాల వలన వానలు", "వానల వలన పంటలు" ఔషధ గుణం లేని చెట్టు అంటు ఏదీ లేదు. కనుకనే చెట్ల యొక్క ప్రాముఖ్యత పురాణ ఇతిహాసాల నుండే ఉంది.
- పారిజాత, దేవదారు, శమీ వృక్షాలు వీటి ప్రాశస్త్యం ఆయా కాలాల్లో వివరించబడ్డాయి.
- ఇదేవిధంగా సామాన్య మానవుడు జీవన విధానంలో ఒక సామెతగా "నిమ్మకు నీరెత్తినట్టు" ప్రయోగింపబడటం.
- ఇదే కాకుండా "వృక్షో రక్షతి రక్షణ" అనే సూక్తుల రూపంలో జనాల జీవనాలపై తెలుగు సాహిత్య రూపంలో కదలాడుతుంది.
- అశోక్ సామ్రాట్ కాలంలో రహదారులకు ఇరువైపులా చెట్లను నాటించి వాటి యొక్క ప్రాధాన్యతను కన్యాకుమారి అంచు నుండి హిమాలయ శిఖరం పైకి విస్తరింపచేశాడు.
- తెలుగు సాహిత్యంలో మొక్కల యొక్క పాత్ర చిన్నపిల్లల పాఠ్య పుస్తకాల నుండి పొలం నాట్లు వేసే పనులదాక పాటల సాహిత్యంలో చోటు సంపాదించుకున్నాయి.

* చిట్టి చిట్టి మిరియాలు చెట్టు కింద పోసి అన్న చిన్న పిల్లల పాటే కానీ,

* వృక్షాన్నిరా, నేను వృక్షాన్నిరా మానవాళికి ప్రాణ బిక్షన్నిరా,

* పచ్చని చెట్టును నేనురా పాలుగారే మనసు నాదిరా,

* పచ్చ పచ్చని చెట్టురా చెట్టు మీద రామచిలకరా అనే భక్తి పాటలే కాని. ఇలా ఎన్నో రకాల పాటల రూపంలో చెట్లు అనేవి మన సాహిత్యంలో చోటు సంపాదించుకున్నాయి. అవి జనపదులు పాడేవి కానీ, సినీ రచయితలు రాసేవి కాని.

- అంతేకాకుండా "ఇస్మాయిల్" అను కవి చెట్ల పై ఎక్కువగా రచనలు
- చేసి "చెట్టు కవి" అని పేరు పొందాడు.

ఉదాహరణలు: చిలుకలు వాలిన చెట్టు, మృత్యు వృక్షం, చెట్టు నా ఆదర్శం. ఈ విధంగా సాహిత్యంలో తమ ప్రత్యేక ముద్రను చెట్లు/మొక్కలు వేసుకున్నాయి.

# సమాచార విశ్లేషణ/విషయ విశ్లేషణ :

- మేము పరిశోధన చేసే అంశాన్ని విషయాన్ని గూర్చి ప్రజలను అడిగి తెలుసుకోగా వారు చెట్ల యొక్క ప్రాముఖ్యాన్ని మాకు వివరించారు.
- ముఖ్యంగా ఔషధాల కోసమని వారు తమ ఇంట ఆవరణలో ఔషధ మొక్కలను పెట్టామని చెప్పారు.
- ఇంకెందరో తమకు చెట్లు ,ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయని అందుకే మేము చెట్లు పెట్టామని చెప్పారు.
- మేము చేసిన క్షేత్ర పర్యటనలో. దాదాపు అధికశాతం మహిళలు వారు తమకు నచ్చిన ప్రతి చెట్లు నాటడం జరిగింది అని వివరించారు. ఎందుకంటే వీరు భక్తితో పూజించడానికి తులసిని, అలంకరణకు పుష్పాలను ఇచ్చే మొక్కలని, మరియు గోరింటాకు చెట్లను, ఔషధాలకు పూదీన చెట్లను, వేప నిమ్మ చెట్లను,మరియు పూజలకు మామిడి జామ చెట్లను నాటాం అని చెప్పారు.
- వీరు పనులు చేసే సమయంలోబతుకమ్మ పాటల మాదిరిగానే, చెట్ల పై కూడా పాటలు పాడుకుంటాము అని చెప్పారు.

# హరిత హారముకు పూర్వము కవిత్వాధోరణులు:-

చెట్లకు మానవులకు అవినాభావ సంబంధం ఉన్నది, మొక్క నుండి చెట్టు వరకు అత్యంత ప్రేమ వాత్సాల్యాలతో పర్యావరణంతో మమేకమై సాగే జీవన యానంలో వరినాట్లు నాటుతూ పడుకునే పాట.

“వరి నారు నాటండి వొయ్యారి భమలారో
సాలు, సాలుకు నడుమ అడుగడుగు యెడమనుంచి
కొత్త విత్తనాలంట కోరినంత పంటంటా..
నారేసిన నాలుగు నెలలకు వరలక్ష్మీ పరుగుపరుగున వచ్చంట.
అంటూ వరి నాటుతూ మహిళలు పాడుకుంటారు.
తెలంగాణలో ఇంకా...

"పచ్చ పచ్చని చెట్టురా
చెట్టుమీద రామ చిలుకరా
రామచిలుక నోట ఎల్లవేళలా
స్వామి నామమే పలుకులురా!
అని జానపదులు పాడుకుంటారు.
"జమ్మిచెట్టు మీద పుట్టరా
పిట్టరా పాల పిట్టర
పాల పిట్టకు చూడ ప్రజలెల్లదారు"
–:పవిత్రమైన దసరా పండగ రోజు జమ్మిచెట్టు మహిమను చాటుతారు.
–: సినిమాల్లో కూడా పాటలు వచ్చాయి అందులో

"కొమ్మల్లో కోయిల పాటలు పాడాలి
పల్లెల్లో అక్షర దీపం వెలగాలి "అంటూ ప్రభంజనం సృష్టించినదీ పాట.
–:ముఖ్యంగా దళితుల,గిరిజనుల జీవితాలలో చెట్టు పచ్చదనం జీవనమై యెపారుతుంది.
అందుకే వృక్షాలను దేవతలుగా కొలుస్తారు.
వేప,రావి,మర్రి,జువ్వి, మేడి చెట్లను పూజిస్తారు.
ఆడవారు తమవారి యోగక్షేమాలు తెలుసుకోవడానికి
"అట్లట్ల బోయేటి అతి రామ చిలుక
తల్లిగారి వార్తలు తెలుసుకురామ్మ
తెలుసుకోస్తే నీకు ఎర్రని ముక్కుకు వెండి పొదిగిస్తా
పచ్చని మొక్కకు పైడి పోదిగిస్తా
గుజాజిరి కాళ్ళకు గజ్జెలేయిస్తా
నివుబోయే తోవల్లో నిమ్మలేయిస్తా
నిమ్మదిని నిల్చుండ నీడలేయిస్త
నీవుబోయే తొవ్వల్ల జామ లేయిస్తా
జామ తిని నివ్వు జాగు చేయక
నీవు బోయే తోవ్వల్ల పాల చెట్లేయిస్తా
పాల పండ్లు తిని పడుకోకు నీవు"
అని అన్ని చెట్ల విశిష్టతను చాటుతూ చెట్లు పక్షులలో తమ అనుబంధాలను నెమరు వేసుకుంటారు.
తాడి చెట్టు గురించి ప్రత్యేకంగా
"ఎంత ఉన్నతమైనది తాటి చెట్టు జన్మ - దాని గుణములో ఉన్నదిరా కన్న తల్లి ప్రేమ
వాసమై నీకు ఆసరగుంటది
నిట్టాడై నీకు నీడగా ఉంటది
పూరిగుడిసెకు పుట్ట కప్పుగా ఉంటది
ఊట బావికి మోట డోనెలందించింది
కాలజ్ఞానానికి కాగితమయ్యింది.
రాజులకు ధాన పత్రమై నిల్చింది" అంటూ పూర్వీకులు పాటలు పాడుకునే వారు.
అంతే కాకుండా అడవులు ఎక్కువగా ఉన్నందుకు మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పై పాట కూడా పాడారు.
"ఆదిలాబాద్ జిల్లరా అది ఎర్రని అడవిమల్లెరా
పచ్చని అడవి అంతా ఆకశమైతే పల్లెలెన్ని జాబిలమ్మలు
ఆ గోండులే వేగు చుక్కలురా.."
తంగేడు చెట్టు కింద వీర నాగమ్మో నా బాల చందురమ్మ తలువాలు పోసుకుందాం
వీర నాగమ్మో నా బాల చందురమ్మ.. అనే జానపద పాటె గాని,
–: నిండు నిమ్మల కింద నిమ్మల కింద అగో చూడో గోపెమ్మ నా గొల్ల వారి మందో అగో సూడో గోపమ్మ అనే జానపద పాటలేగాని పల్లె ప్రజల మాటల్లో పాటల్లో చెట్లను వాడుకున్నారు.

# హరిత హాసము/ హరిత వైభవం:

- భూమికి సొగసు నిచ్చె హరితహారం వచ్చె ఇంటింటా ఒక మొక్కతో ఊరు సంతస మెచ్చె.
- "నిర్మూలించక శోకం భద్రత బతుకు లోకం" "వృక్షో రక్షతి రక్షితః" అవనీతలమవు నోకం

"ఒక్కొక్కరూ ఒక్కో మొక్క
నాటాలి ఎంచక్కా!

మనకోసం జీవించే
త్యాగశీలి ప్రతి మొక్క!!

- ఈ విధంగా తనదైన ప్రత్యేక కవితల రూపంలో కి తెలంగాణ అంత విస్తరించింది.
- తెలంగాణలో అడవుల విస్తీర్ణం పెరగడానికి కారణమైన ప్రణాళిక హరితహారం. ఈ కార్యక్రమం తెలంగాణలో ఒక ప్రభంజనం సృష్టించింది.
- హరితహారం దినదిన హారంగా తెలంగాణ అంతటా పచ్చదనం నింపింది.
- అని ప్రతి పిల్లవాడి నుండి పెద్దవారి వరకు పట్టణాలనుండి పల్లెలకు హరితహారం ధరహస పవనాలను / తన కళ వైభవాన్ని ప్రసరింపజేసింది.

"అమ్మను మరిపించేది
పాపను మురిపించేది
ఆహారం ఇచ్చేది
ఆనందం పెంచేది
పువ్వులనిచ్చేది
బిక్షవాడినైనా
లక్షవాదినైనా
అక్కున చేర్చేది"
"అన్ని మనకిచ్చి తనకేమి మిగిల్చుకోక
రాయి విసిరిన
గల గల నవ్వి
జల జల పండ్లను రాల్చేది
జననం నుండి
మరణం వరకు
విడదీయని బంధం ఉండేది చెట్టు.

- అనుకున్నట్లుగానే పచ్చిక పైరుల పచ్చని అడవుల్ని తలమీద కురులోలే ముడుసింది, లేలేత చిగురుల ఎదిగిన వన దేవతగా హరితహారం పేరు గాంచింది.
- కొంగుల్ని చుట్టంద్రి కోమలాంగి,కోన కొమ్మలంచంద్రి సుందరాంగి

ఊయల్ల ఊగేటి పువ్వుల్ల గుత్తల్ల తలనిమిరి తెంపంద్రి ఆగి ఆగి అనే బతుకమ్మ పాటలో పువ్వులతో పాటుగా మొక్కల ప్రాశస్త్యం కూడా ఉంది.

- హరితహారం తర్వాత ప్రజలు తమకు అవసరయోగ్యమైన మొక్కల్ని పెంచటంలో ప్రాధాన్యత పాటించారు.

ఉదా: ఔషధ మొక్కలు, ఆర్థిక మొక్కలు.

మొక్క మొక్కకు మొక్కు
మొక్కలన్నీ మనకు దిక్కు
చెట్టు చేమ లేకుంటే
మనకెంతో చిక్కు
వన సంపద నిచ్చేది
మొక్కలంటూ.. చాటి చెప్పిన కార్యక్రమం హరితహారం

## పరిశోధన ఫలితాలు: "మా పరిశోధన ఆధారంగా తెలుసుకున్నది ఏమంటే"

- హరితహారానికి ముందు నుండే ప్రజల్లో మొక్కలపై ఎంతో ఆసక్తి కలిగి ఉండేవారని తెలుస్తోంది.
- చెట్లను దైవంగా భావించే సంస్కృతి మనదని, ప్రతి మతంలో చంద్రున్ని పూజించని మతం లేదు, పచ్చదనాన్ని ఇష్టపడని మతం లేదు.
- దసరా పండుగ సందర్భంగా జమ్మిచెట్టు పై పాటలు పాడేవారని తెలుస్తుంది.
- వరినాట్ల పై మహిళలు పాటలు పాడేవారని తెలుస్తుంది.
- చెట్ల పేర్ల తో పాటలు పాడుతూ చిలకలతో రాయబారం చేస్తూ మహిళలు తమ పుట్టింటి అనుబంధాలను నెమరు వేసుకునేవారని తెలుస్తుంది.
- పూర్వ కాలంలో ఎక్కువగా మహిళలు తమ సౌందర్యానికి, అలంకారానికి మరియు ఔషధాలకి, మొక్కలను ఎక్కువ పెంచేవారని తెలుస్తుంది.
- హరితహారం తర్వాత ప్రజల్లో మొక్కల పెంపకం పై మరింత చైతన్యం వెల్లువిరిసింది.

"కాయనిచ్చి పండునిచ్చి
కమ్మదనాన్నిచ్చి
కడుపారగ పెడుతుంది
గాలినిచ్చి వాననిచ్చి
పంటలకే ప్రాణమిచ్చి
పండుగ చేస్తుంది"!

ఇలా తను ఇచ్చిన ఈ పండుగను అందరూ ఆనందంతో ఆస్వాదిస్తున్నారు.
*విద్యాలయాల్లో కూడా హరిత కార్యక్రమం ద్వారా మొక్కల వలన పర్యావరణానికి ఈ నేలకు జరిగే మేలును తెలుసుకున్నారు.

- పిల్లల్లో కూడా మొక్కల రక్షణ పై బాధ్యత పెరిగింది.

**ముగింపు** : తెలంగాణకు హరితహారం కవితా ధోరణి అనే ఉత్తమ ముగింపు మా కవితలు తీసుకువచ్చాయి.

మా కవితలు వినసొంపుగా ఉండే విధంగా మేము జాగ్రత్త పడ్డాం,కవితల వల్ల ప్రజల నోట్లో నిత్య స్మరణీయం అయ్యేలాగా కృషి చేశాం, దానివల్ల ప్రతి ఒక్కరూ చెట్లను నాటుతున్నారు, మరియు సమర్పిస్తున్నారు. హరితహారం వర్థ మై వెలుగొంద అడవులన్ని "ప్రకృతి నవశోభలను గాంచి పరవశించి తరువు తరువైకి హృదయమ్ము తనివి చెందు కాన నాటుమా మొక్కల "కాన" బెరుగు".

- మొక్కల ప్రస్తావన మన పురాణ కాలం నుండి ఉన్న మొక్కలను పూజించడం మన సంస్కృతిలో భాగమైనప్పటికి మనమే మన చేతులార పర్యావరణ/మొక్కల నాశనానికి కారణం అవుతున్నాం.
- హరితహారం అనేది మొదట తన ప్రభావాన్ని చూపి రాను రాను తగ్గిపోవడంతో మొక్కలు పెంచడం చాలాచోట్ల తగ్గుముఖం పట్టింది.
- :-మొక్కలు పెంచడం ద్వారా జరిగే అధిక లాభాలను గమనించాం.
- చీమలకు చెక్కర వేసే సంస్కృతి మనది పాములకు పాలు పోసే సంస్కృతి మనది, పిట్టలకు పిండి వేసే సంస్కృతి మనది.
- కాని ఈ రోజు మనం విషరసాయనాలను వెదజిల్లుతున్నాం.
- చెట్లు అనేవి మనకు అడగకుండానే అన్ని ఇస్తున్నాయి, కాని మనం మాత్రం అడిగిన ఇవ్వటం లేదు.

- హరితహారంలో మొక్కలు నాటుతున్నారు కాని వాటికి రక్షణ కవచాలు ఏర్పాటు చేయటం లేదు, కనీసం నీరు కూడ పెట్టడం లేదు.
- కావున నాటిన మొక్కలకు రక్షణ కవచాలను (tree grounds) అమర్చాలి, ప్రతిరోజు మనం దంత దావనం చేసుకున్నట్లు, శరీరం శుభ్రం చేసుకున్నట్లు ఆ మొక్కలకి నీరుపెడితే ఆ చెట్టమ్మ నీరు పెట్టు ఆరోగ్యంగా ఉంటే ఈ ప్రపంచం అంతా అందనంత ఆరోగ్యంగా ఉంటుంది అని మా ఆశ.
- త్యాగశీలి ప్రతి మొక్క కాయనిచ్చి,పండునిచ్చి,కమ్మదనాన్నిచ్చి, గాలినిచ్చి,వాననిచ్చి, పంటలకై ప్రానమిచ్చె పండగ చేస్తుంది. ప్రతి మొక్క పొట్ట చెక్కలైన బ్రతుకు ధార పోస్తుంది. అందుకే మొక్క మొక్కకి మొక్కు, మొక్కలన్ని మనకు చెందు, మనకు దిక్కు చెట్టు చేమ,లేకుంటె మనకెంతో ముప్పు కావున ప్రజలు మరి కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టాలని మొక్కల పెంపకం పై అని మా అభిప్రాయం.

  "ఆకాశం నవ్వితే హరివిల్లు విచ్చుకున్నట్లు పుడమి తల్లి నవ్వితే పచ్చదనం విరభూస్తుంది"

  ఈ పచ్చదనం నేలంత పర్చుకోవలన్నదే మా పరిశోధన ఆకాంక్ష.